# వామ్మో ఎన్ని వేరియంట్స్.. చూపు ఒకలా.. మాట మరోలా..!

**అతడివి డబుల్ మీనింగ్ మాటలు**

**ఒకే పనిపై పరిపరి విధాలుగా రప్పిస్తాడు**

**సిబ్బంది వస్త్ర ధారణ, పర్సనాలిటీ గురించి కామెంట్లు**

**కొందరికి ఒకలా మరికొందరికి మరోలా రిసీవింగ్**

**నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడమే..**

**బూర్గుల వైద్యుడి "లీలలు" ఇవి**

**డాక్టర్ రాఘవేందర్ పై సిబ్బంది "30 పేజీల" ఫిర్యాదు**

**డాక్టర్ పై విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** అపరిచితుడు సినిమాలో హీరో విక్రమ్ లో ఉన్న వేరియంట్స్ అన్ని బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లో కనిపిస్తాయి అంటూ సాక్షాత్తు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది బాధితులు చెబుతుండడం సంచలనానికి దారితీస్తుంది. ఏకంగా సదరు వైద్యుడిపై 30 పేజీల ఆరోపణల పత్రాలను రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయడం గమనర్హం. ఈ వివాదం నుండి తప్పించుకునేందుకు డాక్టర్ గ్రామంలో ఓ వర్గాన్ని ఆశ్రయించి వారితో తన క్యారెక్టర్ మంచిదేనని చెప్పే ప్రయత్నాలు చేస్తుండడం ఇందులో కోసం మెరుపు. తాజాగా బూర్గుల డాక్టర్ పై వెల్లువెత్తుతున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా అధికారి కే లలిత దేవి డాక్టర్ పై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో అతనిపై ఓ విచారణ బృందాన్ని నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. 30 పేజీల కథనం.. షాద్ నగర్ నియోజకవర్గము ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ రాఘవేందర్ పై ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెజార్టీ సిబ్బంది అతనిపై లైంగిక వేధింపుల పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. బూర్గుల పిహెచ్సిలో మొత్తం 8 అనుబంధంగా సబ్ సెంటర్లు ఉన్నాయి. మధురాపూర్, అన్నారం, బూర్గుల, చటాన్ పల్లి, దూసకల్, కమ్మదనం, రాయికల్, వెలిజర్ల సెంటర్లు ఉన్నాయి. ఇందులో ఏఎన్ఎంలు 12 మంది, సూపర్వైజర్లు ఒకరు, ఎంపీహెచ్ఈఓ ఒకరు, ఎమ్మెల్ హెచ్పిలు నలుగురు, ఆశాలు 38 మంది కార్యకర్తలు ఉన్నారు. ఇటీవల కాలంలో ఇందులో ఇద్దరు ఎంఎల్ హెచ్ పిలు అన్నారం, రాయికల్ సెంటర్లకు సంబంధించిన వారు వెళ్లిపోయారు. అదేవిధంగా వెలిజర్ల ఎంఎల్ హెచ్ పి రాజీనామా చేశారు. ఇదంతా డాక్టర్ రాఘవేందర్ పుణ్యమే అని వారు తమ ఫిర్యాదు పత్రంలో పేర్కొనడం గమనర్హం. ముఖ్యంగా మహిళా సిబ్బందిని వేధించడంలో డాక్టర్ రాఘవేందర్ ముందుంటాడని 30 పేజీల కథనంలో వేలువరించారు. మహిళలు వేసుకునే డ్రెస్సింగ్ సెన్స్ నుండి పర్సనాలిటీ వరకు కామెంట్లు చేస్తాడని డాక్టర్ తీరుపై మండిపడుతూ ఫిర్యాదు చేశారు. డబుల్ మీనింగ్ డైలాగులతో చూపులు ఒకలా మాటలు మరోలా ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ రాఘవేందర్ గదిలో ఒంటరిగా మహిళ వెళ్లే పరిస్థితి లేదని ఫిర్యాదు చేయడం పట్ల పరిస్థితి మనకు అర్థమవుతుంది. మహిళా సిబ్బందిని టార్గెట్ చేసుకొని ఎల్లవేళలా ఇబ్బందులకు గురి చేయడం అతని నైజం అని పేర్కొంటున్నారు. మెడికల్ ఆఫీసర్ వద్ద ఏ పనికి వెళ్లిన ఆరోజు మొత్తం అతనితో ఉండాల్సి ఉంటుందని పనిచేయకుండా తన ముందు ఉండేలా చూస్తాడని పనిచేయకుండా సతాయిస్తాడని తెలిపారు. ఎవరైనా సెలవు పత్రం ఇవ్వడానికి తోటి సిబ్బందికి ఇచ్చి పంపిస్తే నువ్వు బ్రోకర్ వా ఇదేమైనా లవ్ లెటరా అంటూ వేధిస్తాడని సిబ్బంది 30 పేజీల కథనంలో పొందుపరిచారు. సమావేశాల సందర్భంగా మహిళలు వ్యక్తిగత ప్రాబ్లమ్స్ తో వాష్రూమ్స్ కు వెళ్ళినా కూడా అందరి ముందు చాలా నీచంగా మాట్లాడతాడని ఈ విషయం అందరికీ తెలుసని పేర్కొన్నారు. పేషెంట్ల పట్ల కూడా జాలి కరుణ దయ లేకుండా మూర్ఖత్వంగా వ్యవహరిస్తాడని గర్భవతి మహిళలు వస్తే వారిని గంటల తరబడి నిలబెడతాడని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది చెప్పింది ఎప్పుడు పట్టించుకోరని అతడు చెప్పింది మాత్రమే ఏకపక్షంగా వినాలని ఎవరి సమస్యలు పట్టించుకోడని ఇలాంటి డాక్టర్ తమకు వద్దంటూ 30 పేజీల కథనంలో పేర్కొన్నారు. అతన్ని మార్చండి లేదా మమ్మల్ని తీసేయండి.. 2024 సంవత్సరం నుండి మొదలైన ఈ వివాదం పట్ల ఉన్నతాధికారులు సరిగా స్పందించలేదని గతంలో ఓ అధికారికి ఫిర్యాదు చేస్తే ఇలాంటివి ఆడవాళ్లకు సాధారణమేనని పట్టించుకోకూడదని అలాగే పని చేయాలని ఉచిత సలహా ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇబ్బందులకు గురిచేస్తున్న ఇలాంటి డాక్టర్ను అయినా ప్రభుత్వం మార్చాలి లేదా తమనైన వేరే చోట బదిలీ చేయాలని సిబ్బంది ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. డాక్టర్ రాఘవేందర్ ఉన్న సమయంలో పేషంటు రావడానికి కూడా కొంతమంది జరుగుతున్నారని వారు పేర్కొనడం గమనర్హం. అతనికి ఇష్టమైన వారికి ఒకరకంగా సెలవులు ఇష్టం లేనివారికి మరోరకంగా సెలవులు ఇవ్వకుండా వేధిస్తాడని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టిక సైతం తన వెంట పెట్టుకుని వెళ్తాడని ఇదేం చాదస్తమో ఎవరికి అర్థం కాదని తెలిపారు. అతని చర్యల వల్ల మా కుటుంబాలు నాశనం అయ్యే ప్రమాదం.. బూర్గుల డాక్టర్ రాఘవేందర్ చర్యల వల్ల తమ సంసారాలు నాశనమయ్యే ప్రమాదం ఏర్పడిందని అస్తమానం వేధిస్తూ డబుల్



మీనింగ్ లతో తమను టార్గెట్ చేసి మాట్లాడడం తన దానికి వచ్చేలా ఇబ్బందులు సృష్టించడం లాంటి పలు ఘటనలతో తమకు భద్రత కరువైందని పేర్కొన్నారు. ఆడవాళ్ళం ఇంతకన్నా ఎక్కువ చెబితే బాగోదని తమ జీవితాలు నాశనం అవుతాయని ఈ ఆసుపత్రిలో జరుగుతున్న పలు వివాదాలను అరాచకాలను అక్రమాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. కులం పేరుతో బెదిరింపులు డాక్టర్ రాఘవేందర్ తన కులాన్ని అడ్డం పెట్టుకొని సిబ్బందిపై ప్రయోగించే ప్రయత్నం చేస్తున్నాడని బెదిరింపులకు దిగుతున్నాడని సిబ్బంది పేర్కొన్నారు. తనను ఎవరు ఏం చేయలేరని (పీకలేరని) వల్గర్ లాంగ్వేజి మాట్లాడతాడని పేర్కొన్నారు. తోటి మహిళ సిబ్బంది పట్ల అవమానియంగా మాట్లాడుతూ చూపులు ఒకలా మాటలు మరోలా కలుపుతూ అస్తమానం తోటి వైద్యులను, సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్న వైనంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విచారణకు ఆదేశించిన జిల్లా అధికారి.. బూర్గుల డాక్టర్ రాఘవేందర్ పై జిల్లా వైద్యశాఖ అధికారి కే లలిత దేవి విచారణ ఆదేశించారు. 30 పేజీల ఫిర్యాదు తో పాటు వ్యక్తిగతంగా సిబ్బంది జిల్లా కార్యాలయానికి వెళ్లి వైద్య అధికారిని ముందు బోరుణ విలపించడంతో ఆమె వెంటనే ఈ వివాదంపై విచారణ బృందాన్ని నియమించినట్లు తెలుస్తుంది. త్వరలోనే విచారణ బృందం బూర్గుల వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఈ ఆరోపణలపై విచారణ జరుపనున్నట్లు సమాచారం..

## మంచికి ఓటెయ్యండి.. ధర్మాన్ని గెలిపించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**మున్సిపల్ ఎన్నికల్లో మంచివారికి టికెట్**

**టికెట్ రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం**

**అభ్యర్థి ఎంపిక నిష్పక్షపాతంగానే జరుపుతాం**

**అవినీతికి దూరం.. అభివృద్దే నా ధ్యేయం**

**నాకు ప్రజలే బాసులు - వాళ్ళు చెప్పేదే వేదం**

**గత పాలకుల మాదిరి అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు చేయలేదు**

**కమిషన్లు కక్కుర్తి ఇండ్ల కూల్చివేతలు లేవు**

**మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కంకణం**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల వ్యాఖ్యలు**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంలో గత రెండేళ్ల నా పాలనలో ప్రజలను ఎంతో ఇష్టంగా చూసుకున్నాను.. అవినీతి అక్రమాలకు పాల్పడలేదు. ఎవరి వద్ద డబ్బులు వసూళ్లు చేయలేదు.. మున్సిపాలిటీ అడ్డం పెట్టుకొని సామాన్యుల ఇండ్లు కూల్చలేదు. శత్రువు కైనా సరే సహాయం చేశాను. ఇది కాంగ్రెస్ పద్ధతి.. ఈనాడు పద్ధతి తప్పిన పనులు చేయలేదు గత పాలకుల మాదిరిగా ఎవరిని దోచుకోలేదు.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచికి ఓటెయ్యండి ధర్మాన్ని గెలిపించండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పట్టణ ప్రజలను కోరారు. శనివారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు సహకరించిన వారికి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం ఆయన ఈడెన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత పదివేల పాలనకు తన రెండేళ్ల పాలనకు వ్యత్యాసం ఏమిటో ప్రజలే గ్రహిస్తున్నారని అన్నారు. అందరి కొట్లాటనే తన కొట్లాట అని ఎవరిపై రాజకీయ విద్వేషాలు లేవని సంక్షేమం అభివృద్ధి చేయాలని కసి పట్టుదల ప్రజలను చూసి తనలో వచ్చిందని అన్నారు. రెండేళ్లలో 1350 కోట్ల రూపాయలను అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అభివృద్ధికి తాను కంకణ బద్ధుడై ఉన్నానని అన్నారు. గత పాలనలో ఓల్డ్ హైవే రోడ్డుపై వరినట్లు వేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈరోజు నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉన్నాయో ప్రజలే చెబుతారని అన్నారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో 88 కోట్లు, రెండవ దఫా 18 కోట్లు, మూడవ దశ దాదాపు 25 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. మరో 80 కోట్ల వరకు వీలైతే నిధులు సాధిస్తానని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజలలో ఉన్న వారికి టికెట్లు.. పట్టణంలో నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేసిన వారికి ప్రజల్లో గుర్తింపు బాగా ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుందని అన్నారు. టికెట్ల ఎంపికలో తన ప్రమేయం ఏమీ ఉండబోదని అన్నారు. అన్ని వార్డుల్లో కమిటీలు వేశామని అదేవిధంగా ప్రత్యేక సర్వేలు కూడా జరుగుతున్నాయని వాటి ఆధారంగానే ప్రజలు గుర్తించిన నాయకుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని అన్నారు. టికెట్ రానివారు ఎలాంటి బాధపడాల్సిన అవసరం లేదని వారికి పార్టీ పదవులు లేదా ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు త్వరలోనే వరిస్తాయని వాటికి ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు టికెట్లు వరిస్తాయని ఎవరి జోక్యం ప్రమేయం ఉండబోదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం విశాల మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్వర్ పాషా దామోదర్ రెడ్డి గంద్రతి బాలరాజ్ గౌడ్ జంగా నరసింహా యాదవ్ అంగనూరు బస్వం రఘునాయక్ పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్ నలమూని శ్రీధర్ మనీష్ జితేందర్ రెడ్డి అందేమోహన్ దిలీప్ నాగరాజు శ్రావణి వర్ష అసద్ ముఫ్తార్ అలీ, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, జంగారి రవి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, రాయకల్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**జాతీయ రహదారి భద్రత**

**మాసోత్సవంలో విద్యార్థులతో ర్యాలీ**




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు, పట్టణ సీఐ కరుణాకర్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ కంచి వేణు మాట్లాడుతూడ రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, అతివేగం ప్రమాదకరం అనే అంశాలపై వివరించారు. విద్యార్థులతో నినాదాలు, పోస్టర్ ప్రదర్శనలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. "విద్యార్థులే భవిష్యత్తు రోడ్డు వినియోగదారులు. ఇప్పుడే వారిలో భద్రతా అలవాట్లు పెంపొందిస్తే సమాజం మరింత సురక్షితంగా మారుతుంది" అని ఆయన అన్నారు. అనంతరం సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, "హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి", "అతివేగం ప్రమాదకరం", "మద్యం సేవించి వాహనం నడపరాదు" వంటి సందేశాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారని తెలిపారు. రహదారి ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ఈ ర్యాలీల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యతపై వీధి నాటకాలు, 'రోడ్ సేఫ్టీ' డెమోలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని, ఇతరులను కూడా పాటించేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది దాసరి కోటేశ్వర్, కానిస్టేబుళ్లు కత్తుల నాగరాజు, సురేష్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల & కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా ఇందిరానగర్ మస్జిద్**

**ఇమామ్ మహమ్మద్ పాషా**

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** మండలంలోని జమ్మికుంట మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల & కళాశాలలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందిరానగర్ మస్జిద్ ఇమామ్ సాబ్ మహమ్మద్ పాషా హాజరై పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవం, స్థిరత్వం సాధ్యమవుతుందని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఈ



కార్యక్రమంలో పలు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది



**మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించాలి**

**వాసల శ్రీనివాస్ అధ్యక్షుతన జరిగిన సభ**

**- బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుంది.**

**- గాంధీపేరు తొలగించడం బీజేపీ పతనానికి నాంది.**

**- పేరు తొలగించడానికి వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేసిన పలు గ్రామపంచాయతీలు.**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** బీజేపీ అనాలోచిత నిర్ణయాల వలన పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,బీజేపీ ప్రభుత్వం పథకాలను తీసివేయడం తప్ప కొత్త పథకాలు,ప్రజలకు ఏం తీసుకురాలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని భీంపల్లి గ్రామంలో జాతీయ,రాష్ట్రీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు,కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి,పార్లమెంట్ అబ్జర్వర్ దుద్దిళ్ల శ్రీను బాబు,పిసిసి జెనరల్ సెక్రెటరీ ధర్మారావు,కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ,భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ బాగుంటేనే,దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెల్లడించారు

## అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అర్గనైజర్ గా,బచ్చల శ్రీకాంత్, నియామకం

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నా పైన పెట్టిన**

**నమ్మకాన్ని వమ్ము చేయబోను, శ్రీకాంత్**

**హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నియామక ఉత్తర్వులు జారీ**

**రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ ముదిరాజ్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏబీజేపీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అర్గనైజర్ గా హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండల భీంపల్లి కి గ్రామానికి చెందిన, జర్నలిస్ట్ బచ్చల శ్రీకాంత్ ముదిరాజ్, నియమితులయ్యారు. హనుమకొండ లోని వేదాంత అకాడమీ కార్యాలయంలో, రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. గత కాలంగా జర్నలిస్ట్ గా కొనసాగుతున్న, జర్నలిజం రంగంలో , జర్నలిస్టుల సమస్యలపై ఆయనకున్న అవగాహనను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది. జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీకాంత్, పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్, ఇసంపెల్లి వేణు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగిసుధాకర్, అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొడక్షన్స్ ఫోర్స్ రాష్ట్ర చైర్మన్ చుంచు కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ సింగ్, సహచర జర్నలిస్ట్ మిత్రులకు శ్రీకాంత్, కృతజ్ఞతలు తెలిపారు. నియామకం పట్ల, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

